RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 321 పేజీలు - 04 వెల - 05/- గురువారం 1 ఆగష్టు 2024



# పరిశ్రమలను తిరిగి రప్పిస్తాం.!

-మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపు పై సమీక్ష.

-పరిశ్రమల శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష.

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 31:
రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, తీసుకురావాల్సిన కొత్త పాలసీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా...తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోయారని సీఎం అన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం, రాజకీయ వేధింపులకు గురిచేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని...కొత్త కంపెనీలు కూడా రాలేదని సీఎం అన్నారు. మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కల్పించాల్సిన అసవరం ఉందన్నారు. పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను కూడా ఇతర అవసరాలకు వినియోగించారని సీఎంకు అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల పట్టాల కోసం అంటూ తీసుకున్నారని అధికారులు తెలిపారు. పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు అసవరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉన్నా...పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చారని వివరించారు

మిగతా 2లో

# సీబీఐకి అప్పగించమని జీవో ఇచ్చారుగానీ...

## ముందుకు తీసుకువెళ్లలేదు.!

-ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి వినతి పత్రం అందించిన సుగాలీ ప్రీతి తల్లి శ్రీమతి పార్వతి.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 31:
'మా అమ్మాయి సుగాలీ ప్రీతిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన కేసును సీబీఐకి అప్పగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చింది. అయితే సీబీఐ వరకూ కేసు వెళ్లలేదు' అని సుగాలీ ప్రీతి శ్రీమతి పార్వతి కన్నీటి పర్యంతమవుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతి పత్రం అందించారు. మంగళవారం సాయంత్రం మంగళగిరిలో పవన్ కళ్యాణ్ ని తన కుటుంబంతో కలసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరే ఆడ బిడ్డకు జరగకుండా చూడాలని కోరారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు. ఈ కేసు విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సుగాలీ ప్రీతి కేసు విషయంలో ఆమె తల్లి శ్రీమతి పార్వతి పోరాడుతూనే ఉన్నారనీ, ఈ విషయంపై పోలీసు అధికారులతో మాట్లాడతానని తెలిపారు.

4లో

# రాష్ట్ర చరిత్రలో తొలిసారి.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై ప్రభుత్వం ఆర్డినెన్స్..!

-గత ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి రేపటితో ముగియనుండటంతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది.

-సుమారు రూ.1.30 లక్షల కోట్లతో 4 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌కు ప్రభుత్వం ఆమోదం తీసుకుంది.

-దీంతో రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒకే ఏడాదిలో రెండుసార్లు ఓటాన్ అకౌంట్

# ఎక్సైజ్‌శాఖలో హాలోగ్రామ్స్ కుంభకోణం.. గుర్తించిన విజిలెన్స్ కమిషన్

-జగన్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ద్వారా చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి.

-నకిలీ హెూలోగ్రామ్ స్టిక్కర్ల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా జరిగినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

-నకిలీ హాలోగ్రామ్ ఉన్న మద్యం బాటిళ్లు నేరుగా డిస్టిలరిల నుంచి దుకాణాలకు తరలినట్టు తెలుస్తోంది.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 31:
మద్యం సీసాలపై ముద్రించే సెక్యూరిటీ హాలోగ్రామ్స్ సరఫరా టెండర్ల వ్యవహారంలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు విజిలెన్స్ కమిషన్ గుర్తించింది. ముందస్తు కుమ్మక్కు, కుట్ర మేరకే నిబంధనలకు విరుద్ధంగా హాలోగ్రామ్ టెండర్లు కట్టబెట్టారన్న ఫిర్యాదులపై గతంలోనే విచారణ జరిపిన విజిలెన్స్ కమిషన్ పలు అవకతవకల్ని నిర్ధారించింది.
వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని గతేడాది సెప్టెంబరులో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించగా జగన్ ప్రభుత్వం దాన్ని తొక్కిపెట్టింది. ఏపీఎస్?బీసీఎల్ ఎండీగా పని చేసిన వాసుదేవరెడ్డి ఈ వ్యవహారంలో ప్రధాన పాత్రధారి అన్న ఫిర్యాదులున్నాయి. మద్యం కుంభకోణంపై సీఐడీ విచారణకు కూటమి ప్రభుత్వం ఆదేశించడంతో నాటి విజిలెన్స్ కమిషన్ నివేదిక తాజాగా బయటకొచ్చింది. దీనిపై సీఐడీ దృష్టి సారించింది.మద్యం సీసాలపై ముద్రించే హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా కోసం 2020 సెప్టెంబరులో ఏపీఎస్?బీసీఎల్ టెండర్లు పిలిచి చెన్నైకు చెందిన కుంభత్ హాలోగ్రాఫిక్స్ సంస్థను %వా%-1గా ఖరారు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఈ టెండరు కట్టబెట్టారని విజిలెన్స్ కమిషన్ గుర్తించింది. హాలోగ్రామ్‌ల తయారీ, ప్రింటింగ్, నంబరింగ్, సరఫరాలో కుంభత్ హాలోగ్రాఫిక్స్‌కు అనుభవం లేదు. ధ్రువీకరణ పత్రాలు నిజమైనవా? కావా అనేది నిర్ధారించుకోలేదు.

మిగతా 2లో

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ నిరాకరించిన జిల్లా కోర్టు.



-ఎన్నికల వేల సీఐ నారాయణస్వామిపై దాడి, టీడీపీ ఏజెంట్ పై హత్యాయత్నం.

-నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పిన్నెల్లి.

-పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై నేడు గుంటూరు జిల్లా కోర్టులో విచారణ.

ఆంధ్ర ప్రగతి గుంటూరు జులై 31:
వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి న్యాయస్థానంలో మరోసారి చుక్కెదురైంది. గుంటూరు జిల్లా కోర్టు పిన్నెల్లికి బెయిల్ నిరాకరించింది. గతంలో సెషన్స్ కోర్టు పిన్నెల్లి బెయిల్ పిటిషన్ ను తోసిపుచ్చడం తెలిసిందే. ఇప్పుడు గుంటూరు డిస్ట్రిక్ట్ కోర్టులోనూ ఆయనకు నిరాశ తప్పలేదు. ఎన్నికల సమయంలో కారంపూడి సీఐ నారాయణస్వామిపై దాడి, టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి, హత్యాయత్నం చేశారన్న అభియోగాలతో పిన్నెల్లిపై కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసుల్లో ఆయన రిమాండ్ ఖైదీగా నెల్లూరు జైలులో ఉన్నారు.ఈ రెండు కేసుల్లోనూ బెయిల్ కోరుతూ, పిన్నెల్లి దాఖలు చేసిన పిటిషన్లపై నేడు గుంటూరు జిల్లా కోర్టు విచారణ చేపట్టింది. ఆ రెండు బెయిల్ పిటిషన్లను న్యాయమూర్తి కొట్టివేశారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాడా..?

2లో



# జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాడా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 31: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ తన ఐదేళ్ల పాలనతో ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారు. కనీసం వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. అయితే ఓటమి నుంచి పాఠాలు నేర్చుకునేందుకు జగన్ సిద్ధంగా లేరు. ఇప్పటికీ తానే అధికారంలో ఉన్నట్లు ఆర్డర్లు వేస్తున్నారు. తనకు ప్రతిపక్షనేత హోదా కావాల్సిందే అంటున్నారు. కూటమి సర్కారు ఏర్పడి కనీసం రెండు నెలలు గడవలేదు. జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు. ప్రభుత్వ ఆస్తుల తాకట్టుల లెక్కలే ఇంకా తేలలేదు. వాటిని డైవర్ట్ చేయడానికి అన్నట్లు రాష్ట్రంలో శాంతిభద్రతలపై గగ్గోలు పెడుతున్నారు. దాంతో సొంత పార్టీ నేతల్లోనే ఆయనపై అసహనం వ్యక్తం అవుతోందంట.

సీఎంగా ఉన్నప్పుడు నియంతలా వ్యవహరించిన జగన్ మాజీ అయ్యాక కూడా తాను పట్టిన కుందేలుకి మూడేకాళ్లన్నట్లు కూటమి సర్కార్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. రాష్ట్రంలో హింస తాండవిస్తోందంటూ గగ్గోలు పెడుతున్నారు. గెలిచిన తన అరాకొర టీమ్‌ని వెంటపెట్టుకుని హస్తిన వరకూ వెళ్లి మరీ ధర్నా చేసి వచ్చారు. అయితే తెలుగుదేశం కూటమి అధికార పగ్గాలు చేపట్టి నిండా రెండు నెలలు కాలేదు. అప్పుడే జగన్ విమర్శలకు ఉపక్రమించడమేంటని జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు.

హామీల అమలులో చంద్రబాబు చేతులెత్తేశారంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తుందని, వైసీపీ కార్యకర్తలపై దాడులు,హత్యాకాండ జరుగుతున్నదన్న జగన్ ఆరోపణలపై లెక్కలు చెప్పాలని అధికార పార్టీయే కాదు. సొంత పార్టీ నేతలు కూడా అడుగుతున్నారు. జగన్ హస్తిన వేదికగా చేసిన ధర్నాలో ఇదే ప్రశ్న జాతీయ మీడియా నుంచి కూడా ఎదురైంది.

చంద్రబాబు పాలనా పగ్గాలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో 36మంది వైసీపీ కార్యకర్తలను చంపేశారంటూ జగన్ చేసిన ఆరోపణపై ఆధారాలు, వివరాలు చెప్పాలంటూ జాతీయ స్థాయి మీడియా ప్రశ్నిస్తే.. టాపిక్ డైవర్ట్ చేయవద్దు. లంచ్ టైం అయ్యింది, భోజనం చేయండంటూ మాట దాటేశారాయన. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఇదే డిమాండ్ చేశారు. అయితే జగన్ మాత్రం ఆ ప్రశ్నకు సమాధానం చెప్పడం లేదు. అసలు అసెంబ్లీ ముఖమే చూడలేదు. దీంతో నిత్యం విశ్వసనీయత గురించి మాట్లాడే జగన్ మాటలకు అసలు విశ్వసనీయతే లేకుండా పోయిందంటున్నారు.

ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేత పత్రాల విడుదల పై కూడా జగన్ విమర్శలు గుప్పిస్తున్నారు. తన పాలనను విమర్శించే లక్ష్యంతోనే తప్పుడు లెక్కలతో, శ్వేత పత్రాల పేర చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని జగన్ గగ్గోలు పెడుతున్నారు. తన హయాంలో అప్పుల గురించి చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని ప్రకటిస్తున్న జగన్.. అవి అబద్ధాలన్న ఆరోపణకు మాత్రం ఆధారాలు చూపమంటే మాట దాటేస్తున్నారు. జగన్ తీరుతో సొంత పార్టీలో కూడా వ్యతిరేకత వ్యక్తం అవుతోందంట.

ధర్నాకు ఇండియా కూటమి నేతల హాజరును గొప్పగా చెప్పుకుంటున్న జగన్.. వారు ఆ ధర్నాలో వారు కూటమి ప్రభుత్వంపై ఒక్కటంటే ఒక్క విమర్శ కూడా చేయకపోవడంపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదు. జగన్ తాపత్రయమంతా.. ఎలాగోలా కాంగ్రెస్ కూటమికి దగ్గరై తనపై ఉన్న అక్రమాస్తుల కేసుల విచారణ వేగవంతం అయితే పొలిటికల్ ప్రొటక్షన్ సంపాదించుకోవడం కోసమేనన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే జగన్ ధర్నాకు కాంగ్రెస్ నేతలు హాజరు కావడం కాదుకదా.. కనీసం మద్దతు కూడా ప్రకటించలేదు. మరోవైపు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తుంటే కాంగ్రెస్ ఎందుకు మద్దతు తెలపడం లేదో అర్థం కావడం లేదని జగన్ అంటున్నారు. ఆ క్రమంలో జగన్‌కు ఏపీసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఆయన చెల్లెలు షర్మిల గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. అయిదేళ్లు అరాచక పాలన సాగించి ఇప్పుడు ఉనికి కోసం ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అదలా ఉంటే అసెంబ్లీకి గైర్హాజరై.. ప్రభుత్వ తీరును అసెంబ్లీ బయట తప్పుపడుతూ చేస్తున్న హంగామా వల్ల జగన్ కు రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. దేశంలో బీజేపీ ప్రభ నెమ్మది నెమ్మదిగా మసకబారుతున్న సూచనలు కనిపిస్తుండటం, అదే సమయంలో కాంగ్రెస్ పుంజుకుంటున్న సంకేతాలు కనిపిస్తుండటంతో.. జగన్ తన విధేయతను కాంగ్రెస్ వైపు మళ్లించి, ఆ పార్టీ అండకోసం నేల విడిచి సాము చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. అయితే నిజంగానే కాంగ్రెస్ దేశంలో బలపడి, బీజేపీ బలహీన పడినా జగన్ కు రాజకీయంగా నష్టం తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదు. కాంగ్రెస్‌తో విభేదించి పార్టీ పెట్టుకున్న జగన్‌ను కాంగ్రెస్ పెద్దలు దగ్గరకు రానివ్వరు.

అదీకాక రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం అయితే.. ఆ మేరకు నష్టపోయేది వైసీపీ మాత్రమే.. వైసీపీ ఓటు బ్యాంకు కాంగ్రెస్ నుంచి వచ్చిందే. అలాగే వైసీపీలో నేతలూ, క్యాడర్ దాదాపు కాంగ్రెస్ నుంచి వచ్చి చేరిన వారే.. రాష్ట్ర విభజన ఎఫెక్ట్‌తో కాంగ్రెస్ దెబ్బతినడం వైసీపీకి కలిసి వచ్చింది. కనుక జాతీయ స్థాయిలో, ఏపీలో కాంగ్రెస్ బలపడితే జగన్ పార్టీ ఉనికి కూడా కనిపించదంటున్నారు. ఇప్పటికైనా జగన్ తన తీరు మార్చుకోకుండా.. కనీసం జనంనమ్మడానికి కూడా అవకాశం లేని ఆరోపణలు చేస్తూ రచ్చ చేసుకోవడం వల్ల నష్టమే కానీ ఇసుమంతైనా ప్రయోజనం ఉండే పరిస్థితి కనిపించడం లేదు.


### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## ఇకపై పేరెంట్స్ కమిటీ స్థానంలో.. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 31:

ఆంధ్రప్రదేశ్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం పాలనలో మార్పులు చేస్తోంది. గత ప్రభుత్వంలో అమలైన కొన్ని విధానాలను మార్చుతూ నిర్ణయం తీసుకుంటున్నారు. ఇప్పటికే పలు రంగాల్లో సమూల మార్పులు తీసుకొచ్చిన ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఉండే పేరెంట్స్ కమిటీ స్థానంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీని ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు.స్కూళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఇప్పటి వరకు పేరెంట్స్ కమిటీలు అమల్లో ఉన్నాయి. అయితే తాజాగా వీటిలో స్థానంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగానే గురువారం మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలల్లోమధ్యాహ్నభోజనం మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడం ఈ మేనేజ్‌మెంట్ కమిటీ విధులు.ఇక ఆగస్టు 8వ తేదీన ఇందుకు సంబంధించి ఎన్నికలను నిర్వహించనున్నారు. అదే రోజు కమిటీ ప్రమాణ కార్యక్రమం ఉంటుంది. అదే రోజు తొలి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్కూల్ పేరెంట్స్ కమిటీల పదవి కాలం బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఏపీలో భారీగా ఇంజనీరింగ్ సీట్ల మిగులు..!




ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 31:

ఆంధ్రప్రదేశ్ ఈఏపీ సెట్ 2024 తుది విడత కౌన్సిలింగ్ ప్రక్రియ ముగిసింది. తుది విడత కౌన్సిలింగ్‌లో 17,575మంది సీట్లు దక్కించుకున్నారు. కౌన్సిలింగ్ పూర్తై తర్వాత తర్వాత దాదాపు 19వేల సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. మొత్తం అన్ని కాలేజీల్లో కలిపి 18,951 ఖాళీలు ఉండిపోయాయి. వీటిని స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేసుకునే అవకాశం కల్పిస్తారు.

ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈఎపిసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా మంగళ వారం తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేశారు. తుది విడత సీట్ల భర్తీ తర్వాత 18,951 సీట్లు భర్తీ కాకుండా మిగిలి పోయినట్టు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు.అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 3 లోపు తమకు నిర్దేశించిన కళాశాలల్లో ఆన్ లైన్ రిపోర్టింగ్ పూర్తి చేయడం తో పాటు, వ్యక్తిగతంగా కళాశాలలో పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు ఏపీలో జులై 19 నుండి ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభం అయ్యాయి.

ఏపీలో కన్వీనర్ కోటా కింద 24 విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 6981 సీట్లు ఉండగా వాటిలో 6153 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. యూనివర్శిటీ కాలేజీల్లో 828 సీట్లు మిగిలిపోయాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 214 ప్రవేటు కళాశాలల్లో 1,24,324 సీట్లు ఉండగా, 1,06, 324 భర్తీ అయ్యాయని 18వేల సీట్లు మిగిలిపోయినట్టు సాంకేతిక విద్యా శాఖ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన 9 ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 7950 సీట్లు ఉండగా, 7826 సీట్లు భర్తీ చేసామని తెలిపారు. వీటిలో 126 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్శిటీల్లో అందుబాటు లో ఉన్న మొత్తం సీట్లలో 25శాతం ప్రభుత్వ కోటా కింద భర్తీ చేయాల్సి ఉంటుంది. మొత్తం 247 కళాశాలల్లో 1,39,254 సీట్లు ఉండగా, 1,20,303 సీట్లు భర్తీ అయ్యాయని, 18, 951 సీట్లు ఉన్నాయి.

## పరిశ్రమలను తిరిగి రప్పిస్తాం.!

*(మొదటి పేజి తరువాయి)*

పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 66 శాతం ప్రోత్సాహకాలు చెల్లిస్తే....వైసీపీ ప్రభుత్వంలో 34 శాతం మాత్రమే ఇచ్చారని అధికారులు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు. తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.

2014 -2019 కాలంలో 64 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తెస్తే....2019 -2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రమిక వేత్తలు, పెట్టుబడి దారులు నమ్మకం కోల్పోయారని సీఎం అన్నారు. నాడు ఒప్పందం చేసుకుని వైసీపీ ప్రభుత్వ విధానాలతో వెనక్కి వెళ్లిన వారితో మళ్లీ సంప్రదింపులు జరపాలని, అవసరం అయితే తాను కూడా వారితో మాట్లాడుతానని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం అన్నారు. తద్వారా ఏడాది కాలంలో లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాది కల్పించాలని అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి...పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని సీఎం అదేశించారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లోకి నెట్టేసి...నిర్వీర్యం చేసిందని సీఎం అన్నారు.

వచ్చే 100 రోజుల్లో కొత్తగా 5 పాలసీలు తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. నూతన ఇండస్ట్రీయల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్, ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ, టెక్స్ టైల్ పాలసీలు తీసుకురావాలని అన్నారు. అత్యుత్తమ పాలసీల ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతారవణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్ గా చెయ్యాలనే లక్ష్యంతో పాలసీలు రూపొందించాలని అన్నారు. అదే విధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లష్టర్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర అనుమతులు పొందాలని సీఎం అన్నారు. కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండ లేదా పామూరులో కొత్త క్లష్టర్స్ ఏర్పాటు చేయాలని..ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆయా క్లష్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్ వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం అన్నారు. అలాగే కృష్ణపట్నం, నక్కపల్లి, ఒర్వకల్లు, కొప్పర్తి నోడ్స్ ప్రోగ్రెస్ పై చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్, రూ. 60 వేల కోట్లతో ఏర్పాటు అయ్యే ఎన్ టి పి సి గ్రీన్ హైడ్రొజన్ హబ్, ప్రస్తుతం చర్చలు జరుపుతున్న బిపిసిఎల్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.

### గత ప్రభుత్వంలో జరిగిన భూ కుంభకోణంపై

## సమగ్ర విచారణ జరిపించండి.!

**-సీపీఐ నేతలపై గత ప్రభుత్వం బనాయించిన కేసులను ఎత్తేయండి. -సీఎం చంద్రబాబుకు సీపీఐ నేతల వినతి.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 31: రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుని సీపీఐ నేతలు కోరారు. ఒక్క కడప జిల్లాలోనే వేలాది ఎకరాల కబ్జాకు గురయ్యాయని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనంపై విచారణ చేయాలన్నారు. మూడు రాజధానుల పేరుతోనూ విశాఖపట్నం, విజయనగరం, ప్రకాశం జిల్లాల్లో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం చేశారని వివరించారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలను బెదిరించి గత పాలకులు భూములు కాజేశారని ఫిర్యాదు చేశారు. భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, భూ కుంభకోణానికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెలగపూడి



సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడిని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నేతలు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, జల్లి విల్సన్, జే.వి.ఎస్.ఎన్.మూర్తి, ఓబులేసు కలిసి పలు అంశాలపై వినతి పత్రం అందించారు. అమరావతి, పోలవరం నిర్మాణం, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల భారాలు, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడినందుకు సీపీఐ నేతలు, అనుబంధ సంఘాల నేతలపై గత ప్రభుత్వం కేసులు బనాయించిందని, వాటిని ఎత్తేవేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోలవరంను మొదటి దశ వరకే పరిమితం చేయాలనే నిర్ణయాన్ని గత ప్రభుత్వం సమర్థించడం విచారకరమని, 45.72 మీటర్ల ఎత్తులోనే నిర్మాణం జరగాలని కోరారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం కాకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు సీపీఐ నేత నారాయణ మధ్య కాలేజీ రోజుల అంశం గురించి ఆసక్తికరమైన చర్చ జరిగింది. నాడు చేసిన రాజకీయ పోరాటాలు, విద్యార్థి రాజకీయాలను నెమరువేసుకుని కాసేపు ఉల్లాసంగా గడిపారు.

## ఎక్సైజ్‌శాఖలో హాలోగ్రామ్స్ కుంభకోణం..


*(మొదటి పేజి తరువాయి)*

వరుసగా మూడేళ్ల 10 కోట్ల రూపాయల మేర వార్షిక టర్నోవర్ కలిగి ఉన్నామంటూ కుంభత్ సమర్పించిన నివేదికలు అసలైనవా? కావా అనేది సాంకేతిక మదింపు కమిటీ పరిశీలించలేదు. ఆ సంస్థకు సంబంధించిన జీఎస్టీ, ఆదాయపు పన్ను రిటర్న్?లు పరిశీలించలేదు. నిపుణుల కమిటీ ఛైర్మన్ అయిన ఎక్సైజ్ శాఖ కమిషనర్, సభ్యులైన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్, ఆర్థిక శాఖ ప్రతినిధి సంతకాలు సాంకేతిక మదింపు నివేదికలో లేకుండానే టెండర్లు ఖరారు చేసేశారు. నిపుణుల కమిటీ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను గల్లంతు చేశారు.

కుంభత్ సంస్థ హాలోగ్రాముల తయారీ, నంబరింగ్, కోడింగ్, బార్ కోడింగ్ అన్నీ విజయవాడలోనే చేపట్టి అక్కడ నుంచే సరఫరా చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా చెన్నై నుంచి సరఫరా చేశారు. ప్రభుత్వ దుకాణాల్లో సుంకం చెల్లించని మద్యాన్ని విక్రయించేందుకు వీలుగానే ఇలా చేశారని, దీని వెనక నకిలీ హాలోగ్రామ్‌ల దందా జరిగిందన్న అనుమానాలున్నాయి. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణం, హర్యానాలో వెలుగుచూసిన మద్యం కుంభకోణాల్లోనూ ఇలా నకిలీ హాలోగ్రాముల్లతోనే అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. సీఐడీ దర్యాప్తులో ఇవన్నీ ప్రధాన అంశాలు కానున్నాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 31 జూలై 2024

# మహిళా మార్ట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి ఫరూక్





ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 31:
నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బిసి కాలనీ నందు మహిళా మార్ట్ కు శంకుస్థాపన చేసిన న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్,ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ ఎస్ఆర్బిసి కాలనీ అభివృద్ధికి మరియు మహిళల ఆర్థికంగా ఎదగడం కోసమే ఇక్కడ మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఎస్ఆర్బిసి కాలనీకి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వాటిని అభివృద్ధి చేస్తామని మంత్రి ఫరూక్ తెలియజేశారు. అనంతరం అక్కడికి విచ్చేసినటువంటి కాలనీ ప్రజలు ఫరూక్ కి సమస్యలు తెలియజేయడం జరిగింది స్పందించిన ఫరూక్ మున్సిపల్ కమిషనర్ కు మరియు సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఎస్ఆర్బిసి కాలనీలో రోడ్లు , కాలువలు, వీధి దీపాలు , మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో కేవలం రంగులు కొట్టుకోవడం కోసమే వారు పాటు పడ్డారే తప్ప అభివృద్ధి కోసం కాదని ఎగదేవా చేశారు . నంద్యాలలో ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ చైర్మన్ , మున్సిపల్ వైస్ చైర్మన్లు , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన వ్యాయామ అధ్యాపకురాలుకి ఘన సన్మానం

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 31:



సమాజాభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర ఎంతో గొప్పదని, గౌరవంగా పదవి విరమణ పొందడం గొప్ప అదృష్టమని రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. బనగానపల్లి పట్టణంలో స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాల నందు వ్యాయామ అధ్యాపకురాలు వి.విజయ కుమారి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంను కళాశాలలో నిర్వహించారు.పదవీ విరమణ పొందుతున్న విజయ కుమారి భర్త రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ బోర్డ్ కోఆర్డినేటర్ శివ కిషోర్ మరియు వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ కళ్యాణ్, మూర్తి మరియు రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ జి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది క్రీడాకారులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవి విరమణ పొందడం సంతోషదగ్గ విషయం అన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. తాను కూడా డిగ్రీ చదువుతున్నప్పుడు తరగతి గదులు రేకుల షెడ్డులు గా ఉండేవని గుర్తు చేస్తూ విద్యార్థులు చూడవలసినది తరగతి గదులు కాదు విద్యను ఏ విధంగా బోధిస్తున్నారో చూడాలని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడల అభివృద్ధి కొరకు వ్యాయామ విద్య విభాగానికి లక్ష రూపాయల నగదును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వేణుగోపాల్ కు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో వ్యాయామ విభాగం అధ్యాపకుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కోఆర్డినేటర్ శివ కిషోర్ మాట్లాడుతూ వేమ విద్యా విభాగానికి విజయ కుమారి అందించిన సేవలు, సహకారాలు చిరస్మరణీయం కొనిఆడారు.అనంతరం కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ముఖ్య అతిథులు పదవీ విరమణ చెందుతున్న వ్యాయామ అధ్యాపకురాలు వి విజయ కుమారికి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్, అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,డాక్టర్ సుధాకర్ రెడ్డి,డాక్టర్ వసుంధరమ్మ,డాక్టర్ మహమ్మద్ గౌస్, డాక్టర్ రామకృష్ణ,నీతమ్మ, కౌసల్య,రామన్న,నాగ తిమ్మయ్య, నాగరాజ రెడ్డి, రవికుమార్,నారాయణ,నాగరాజు, వహీదా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమంనకు హాజరైన టీడీపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 31:
నంద్యాల జిల్లా కొత్తపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాంఘిక శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి జి. వరలక్ష్మమ్మ పదవి విరమణ చేశారు. ఈ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ , ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు,సహా ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ సర్పంచ్ నారాయణ, గ్రామ ప్రజలు, మరియు విద్యా కమిటీ చైర్మన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమతి జి. వరలక్ష్మమ్మ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి గారు పాల్గొని శ్రీమతి జి వరలక్ష్నమ్మ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.



తదనంతరము విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ఒక ప్రధాన జీవిత సంఘటన ఇది ఒకరి జీవితము యొక్క ముగింపును సూచిస్తుంది. విద్యార్థుల జీవితాలపై వారి విజయాలు తెలివి మరియు ప్రభావాన్ని గుర్తించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అందుకు పదవీ విరమణ రోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటాం. పదవీ విరమణ అనేది ఉపాధ్యాయులకు ఒక ప్రత్యేక సందర్భం తమ వృత్తిని అసంఖ్యాక విద్యార్థులకు విద్యను అంకితం చేశారు వారిని స్మరించుకోవడం ఇది ఒక గొప్ప అనుభూతి నేను కూడా ఇంత స్థాయికి రావడానికి నా గురువులు ప్రధాన కారణం వారిని గుర్తించుకొని వారు పదవీ విరమణ చేసిన అనంతరము నేను హైదరాబాదుకు వెళ్లి నాకు చదువు చెప్పిన గురువులకు శుభాకాంక్షలు తెలిపాను., నేను ఈ స్థాయిలో ఉన్నానంటే ప్రధాన కారణము ఉపాధ్యాయులే !అందుకు విద్యార్థులు చిత్తశుద్ధితో క్రమశిక్షణతో మెలగాలని విద్యలో రాణించాలంటే తల్లి తండ్రి గురువులను దైవాన్ని గౌరవంగా పూజించాలి, ప్రేమించాలి గురువులను ఎవరైతే గౌరవిస్తారో ఖచ్చితంగా ఉన్నత స్థితికి వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రసాదు గారు, సర్పంచ్ నారాయణ, విద్యా కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉద్యోగికి చేసిన సేవలే కీర్తి కిరీటాలు

## -డాక్టర్ వెంకటరెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 31:
ఉద్యోగికి చేసిన సేవలే కీర్తి కిరీటాలు అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సి హెచ్ ఓ గా ఐదు సంవత్సరాలు పనిచేస్తూ పదవీ విరమణ పొందిన పెంచలమ్మను ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలను కాస్త మకౌ ఎన్ నువ్వుఅనుగుణంగా వీధి నిర్వాణలో, నిబద్ధత, నిజాయితీతో చేసిన సేవలు ఎప్పటికీ కీర్తింపబడతాయన్నారు. పదవి విరమణ చేస్తున్న పెంచలమ్మకు శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని, భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలని తెలియజేశారు.అనంతరం ఆమెకు బంగారు ఉంగరాన్ని కానుకగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ వందన, ఎంపీహెచ్ ఈవో హుస్సేన్ రెడ్డి, ఫార్మటిస్ట్ సుధాకర్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన 4 గురు పోలీసులను సన్మానించిన

## కర్నూలు జిల్లా ఎస్పీజి. బిందు మాధవ్.



ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 31:
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు.
ఈ సంధర్బంగా బుధవారం పదవి వీరమణ పొందిన నలుగురు పోలీసులను కర్నూల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి, పోలీసుశాఖకు వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు.

**పదవీ విరమణ పొందినవారు..**

1) కర్నూలు త్రీ టౌన్ పియస్ మహిళా ఎఎస్సై – డి. సుజాత కుమారి
2) కోసిగి పియస్ మహిళా ఎఎస్సై – కె. ప్రేమ లీల
3) కర్నూలు త్రీ టౌన్ పియస్ మహిళా ఎఎస్సై – జెడ్. సుశీల
4) పత్తికొండ పియస్ హెడ్ కానిస్టేబుల్ – కె.ఎన్. మోహన్ రావ్ .

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందిన సిబ్బందితో మాట్లాడుతూ...
కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, మహిళా పియస్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.ద

# ఫేస్బుక్ లలో ఫోటోలు పెట్టుకోవడానికి ఫోజులు ఇచ్చే సంస్కృతి ఫిరోజ్ ది కాదు

## -నాయకులను కించపరుస్తూ మాట్లాడే సంస్కృతి విడనాడాలి.

## -నంద్యాల 12 వ వార్డు టిడిపి కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి దాదాపు 50 రోజులు కావస్తుందని అందులో భాగంగానే నంద్యాలలో ఈ 50 రోజులలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అధికారం వచ్చింది కదా అని సైలెంట్ గా ఉండకుండా వార్డు వార్డు తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్నారని నంద్యాల టిడిపి 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ అన్నారు.ఈ సందర్భంగా ఈరోజు నంద్యాల కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ.. కొందరు కౌన్సిల్ సభ్యులు ఎన్ఎండి ఫిరోజ్ పైన అసత్య ప్రచారం చేయడం సబవు కాదని వారు వార్డు వార్డు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు తప్ప ఫేస్బుక్లలో ఫోటోలు కోసం తిరగడం లేదని తెలియజేశారు . ఏదైనా వార్డుకు సమస్యలు తెలుసుకోవడానికి వచ్చినప్పుడు తమ సమస్యలు తెలియజేయాలి తప్ప ఇలా ప్రచారం చేయడం తగదని భవిష్యత్తులో నాయకులపై హేళనగా మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# నేడు శ్రీశైలంలో సిఎం చంద్రబాబు పర్యటన

నంద్యాల **ఆంధ్ర ప్రగతి** జూలై 31:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం శ్రీశైలంలో పర్యటించనున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని కృష్ణమమకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నల్లమల శ్రీశైలం అడవులను గ్రేహౌండ్స్, బాంబుస్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులు జల్లెడ పడుతున్నారు. శ్రీశైలం ఆలయం, జలాశయం వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రానా పరిశీలించారు. అనంతరం సుండిపెంట ప్రజావేదిక, హెలిప్యాడ్ ప్రాంతాలను వారు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద బాంబు, డాగ్ స్క్వాడ్లతో పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. సీఎం పర్యటన విజయవంతం అయ్యేలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం ఉదయం 9:50గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సున్నిపెంట హెలిప్యాడ్కు చేరుకుంటారు. అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటారు. శ్రీశైల ప్రాజెక్టు వద్ద జలహారతి కార్యక్రమాన్ని చంద్రబాబు నిర్వహిస్తారు. తర్వాత కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సున్నిపెంట వాటర్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులతో సీఎం ముఖాముఖి చర్చాగోష్టి నిర్వహిస్తారు. అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

# తెలంగాణలో రైతురుణ మాఫీ హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్


న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి జూలై 31:



తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్ధత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎౌఆఎం కూటమి భారత దేశ రైతులకు ఓ÷ూఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ ప్రక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

# యూపీఎస్సీ కొత్త చైర్ పర్సన్ గా ప్రీతి సుడాన్

న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి జూలై 31:



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నూతన చైర్ పర్సన్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రీతి సుడాన్ నియమితులయ్యారు. యూపీఎస్సీ చైర్ పర్సన్ గా ఆమె రేపు (ఆగస్టు 1) బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు యూపీఎస్సీ చైర్మన్ గా వ్యవహరించిన మనోజ్ సోని ఇటీవల రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం 2029 వరకు ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాలతో ఆయన పదవి నుంచి వైదొలిగారు. మనోజ్ సోని స్థానంలో యూపీఎస్సీ పగ్గాలు చేపడుతున్న ప్రీతి సుడాన్ ఈ పదవిలో 2025 ఏప్రిల్ 29 వరకు కొనసాగుతారు. ప్రస్తుతం ఆమె యూపీఎస్సీ సభ్యురాలిగా ఉన్నారు. ప్రీతి సుడాన్ 1983 బ్యాచ్ ఆంధ్రా క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి. గతంలో ఆమె జాతీయ స్థాయిలో వివిధ హోదాల్లో సేవలు అందించారు.

# రాష్ట్ర చరిత్రలో తొలిసారి..
## ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై ప్రభుత్వం ఆర్డినెన్స్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 31:

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆన్‌లైన్‌లో మంత్రుల నుంచి ఆమోదం తీసుకున్న ప్రభుత్వం, గవర్నర్ ఆమోదం కోసం పంపింది. గత ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి బుధవారంతో ముగియనున్న దృష్ట్యా ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్సును జారీ చేసింది. 4 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌కు ప్రభుత్వం మంత్రుల నుంచి ఆమోదం తీసుకుంది. సుమారు లక్షా 30 వేల కోట్ల మేర ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్ ఇచ్చింది. 40 విభాగాలకు చెందిన డిమాండ్?లు, గ్రాంట్?లకు ఆమోదం వచ్చేలా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు ఇచ్చింది.అన్నా క్యాంటీన్?ల నిర్మాణం, రోడ్?ల మరమ్మతులు సహా కొన్ని అత్యవసర విభాగాలకు బడ్జెట్ కేటాయింపులు చేసింది. రోడ్?ల మరమ్మతులకు 1100 కోట్ల మేర ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్?లను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. కొన్ని కీలకమైన కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్?కు నిధులు కేటాయించినట్లు సమాచారం. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒకే ఏడాదిలో రెండు సార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు మరో 2 నెలలు సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సెప్టెంబర్ నెలలో పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశముంది.

మరోవైపు దళితులకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సాంఘిక సంక్షేమ శాఖను ఆదేశించారు. సచివాలయంలో ఆ శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ది చేకూరిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సీఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే, వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజూవారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరం ఉందని, వారిని పేదరికం నుంచి బయట పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సీఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని చందబాబు పేర్కొన్నారు.

# కేరళను ముందే హెచ్చరించాం..
## కేంద్ర హోంమంత్రి అమిత్ షా

న్యూఢిలీజులై 31,ఆంధ్ర ప్రగతి : భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్నాయని తాము కేరళను ముందే హెచ్చరించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ముప్పు గురించి కేంద్రం జులై 23నే అప్రమత్తం చేసిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం పౌరులను సకాలంలో సురక్షిత ప్రాంతాలకు తరలించలేదన్నారు.భారీ వర్షాలు కురవగానే 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపించినట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. కొండచరియలు విరిగిన ఘటనలో మృతుల సంఖ్య 183కి చేరింది. వయనాడ్‌లో సహాయక చర్యల్లో ఆర్మీ పోర్టబుల్ బ్రిడ్జిలను వినియోగిస్తోంది.వీటిని రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తొలిసారి ఉపయోగించారు. ఈ బ్రిడ్జిలను హెలికాప్టర్ల సహాయంతో తరలించేందుకు వీలుంటుంది. ఢిల్లీ నుంచి 110 అడుగుల బ్రిడ్జిని తీసుకువచ్చారు. మరో 170 అడుగుల వంతెనను తయారు చేయాలని ఆర్మీ భావిస్తోంది.

# జగన్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

**: మంత్రి పార్థసారథి**

**మంగళగిరిలో మంత్రి పార్థసారథి ప్రెస్ మీట్**

**విజన్ లేని వ్యక్తి వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శలు**

**జగన్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్నారని వ్యాఖ్యలు**





అమరావతి,ఆంధ్ర ప్రగతి జూలై 31: జగన్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... వారు ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలని... అసెంబ్లీకి రాకుండా అబద్ధపు పత్రిక, టీవీ పెట్టుకుని గోబెల్స్ ప్రచారం చేయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడారు. ప్రజల ఉపాధి పట్ల విజన్ లేని వ్యక్తి వలన రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. నేడు అటువంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, చంద్రబాబు మీద నమ్మకంతో ఇతర రాష్ట్రాల వారు పెట్టుబడలు పెట్టడానికి చూస్తున్నారని వెల్లడించారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్న జగన్... ప్రభుత్వంపై అబద్ధపు బురదజల్లుతున్నారని, జగన్ కు దమ్ముంటే రాష్ట్రానికి ఏమి మేలు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తాము విడుదల చేస్తున్న శ్వేత పత్రాలు తప్పు అని అసెంబ్లీకి వచ్చి నిరూపించాలని స్పష్టం చేశారు.

"వ్యక్తిగత గొడవలు, గంజాయికి అలవాటు పడిన వారు చేసిన మారణకాండపై ఢిల్లీకి వెళ్లి వైసీపీ ధర్నాచేయడం సిగ్గుచేటు. వైసీపీ నేతలు చెప్పేవి వాస్తవాలు అయితే అసెంబ్లీలో చర్చించాలి... దాన్ని వైసీపీ పాంప్లెంట్ పత్రికలో ప్రచురించుకోవాలి. ముఖ్యమంత్రి సవాల్ విసిరితే ఆ సవాల్ ను స్వీకరించలేని దౌర్భాగ్య స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారు. పత్రిక, టీవీ ఉందని అబద్ధాలు ప్రచారం చేయడం కరెక్ట్ కాదు. ఆరోగ్య శ్రీలో కూడా రూ. 1500 కోట్లు ప్రభుత్వం ఎగ్గొట్టిందని మాట్లాడుతున్నారు. వైసీపీ దుర్మార్గాలు, దుష్ఫలితాల ప్రభావమే ... రాష్ట్రంలో నేడు ఈ పరిస్థితికి కారణం. వైసీపీ పాలనలో ఆసుపత్రులకు చెల్లించాల్సిన పేమెంట్ చెల్లించకపోవడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపేస్తూ ఎన్నో సార్లు ఆయా ఆసుపత్రులు ధర్నాకు దిగాయి. వైసీపీ నేతలు చేసిన ఆర్థిక అవకతవకల మూలంగా... ఆఖరికి భోజనాలు సప్లై చేసే వారికి కూడా బిల్లులు ఇవ్వలేని దుస్థితి ఉంది.

జగన్ పాలనలో ఎన్నోసార్లు ఆరోగ్య శ్రీ సేవలను కొనసాగించలేమని ఆసుపత్రులు చెప్పాయి. దీంతో ఎంతో మంది పేదలకు ఆరోగ్యం అందలేదు. అబద్ధాలు ప్రచారం చేయడం మాని అసెంబ్లీకి వచ్చి వైసీపీ నేతలు చేసిన మేలు ఏదైనా ఉంటే చెప్పుకోవాలి. రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి అబద్ధాలు ప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకుంటారు" అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# మైనింగ్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష...

అమరావతి,ఆంధ్ర ప్రగతి జూలై 31: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు మైనింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లలో మైనింగ్ శాఖ కార్యకలాపాలు, ఆదాయ వనరులపై ఈ సమావేశంలో చర్చించారు. ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలతో ఒప్పందాలపై సమీక్షించారు. ఒప్పందాల ద్వారా అక్రమాలు జరిగాయని, ప్రభుత్వానికి నష్టం జరిగిందని గుర్తించారు. గడచిన ఐదేళ్లలో మైనింగ్ శాఖ ఆదాయం 7 శాతమేనని నిర్ధారించారు.



ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలు చెల్లింపులు చేయలేదని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని వెల్లడించారు. అక్రమాలపై కేసులు నమోదు చేశామని సీఎంకు వివరించారు. మైనింగ్ శాఖలో అస్తవ్యస్త విధానాల వల్ల సమస్యలు తలెత్తాయని తెలిపారు.

నేటి సమావేశంలో... ఉచిత ఇసుక పాలసీ అమలు, వివిధ ప్రాంతాల్లో ఇసుక లభ్యత, ధరలపై సమీక్షించారు. రవాణా ఖర్చుల వల్ల కొన్ని చోట్ల తక్కువ ధరకు ఇసుక దొరకని అంశంపైనా చర్చించారు. తవ్వకం, రవాణా ఖర్చులు భారం కాకుండా ఎలా వెళ్లాలనే అంశంపై కూడా సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు.

అవసరం ఉన్న వారు రీచ్ నుంచి నేరుగా ఇసుక తీసుకెళితే భారం ఉండదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఇసుక వినియోగదారులకు భారం కారాదని అధికారులకు సీఎం నిర్దేశించారు.

# ఆళ్లగడ్డలో భూ 'చక్రం' ఆగిపోనుందా..?



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 31:** ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉండే ఆ నియోజకవర్గం రాజకీయం ఇప్పుడు ఇంకా ఘాటుగా మారింది. ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేగా భూ యుద్ధం మొదలైంది. ఇద్దరిదీ ఒకే పార్టీ కాదు, ఒకే సెగ్మెంట్ కాదు%ౄ% అయినా, యవ్వారం యమా ఇంట్రస్టింగ్‌గా మారుతోంది.ఏకంగా అసెంబ్లీ దాకా వెళ్ళింది. ఇంతకీ ఏదా నియోజకవర్గం? ఎవరా ఇద్దరు నాయకులు? ఆళ్ళగడ్డ%ౄ%. ఆ పేరులోనే ఫైర్ ఉంటుంది. ఏదో ఒకరకమైన వివాదాలతో ఎప్పుడూ వార్తల్లో నానుతూ ఉంటుంది నంద్యాల జిల్లాలోని ఈ అసెంబ్లీ నియోజకవర్గం. ఆ సిరీస్‌లోనే%ౄ% తాజాగా స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మధ్య కొత్తగా రచ్చ ఎపిసోడ్ మొదలైందట. వాస్తవానికి ఆళ్లగడ్డ, శ్రీశైలం పక్కపక్క నియోజకవర్గాలు కూడా కాదు. వాళ్లిద్దరూ ఒకే పార్టీలో లేరు. అలాంటప్పుడు గొడవేంటి? రచ్చ ఎందుకనే డౌట్ రావడం కామన్. అందుకు బలమైన కారణాలే ఉన్నాయట. ఓ రియలెస్టేట్ వెంచర్ వ్యవహారం ఇద్దరి మధ్య చిచ్చుపెట్టినట్టు తెలిసింది. నిబంధనలు పాటించలేదని, భూ కబ్జా చేశారని ఒకరు, అలా ఏంలేదు,..ఇది కేవలం రాజకీయ దాడేనని అని మరొకరు ఎవరి స్టాండ్ మీద వారు ఉండటంతో వ్యవహారం వీధికెక్కిందట. ఆ రచ్చ అలా అలా ముదిరి ఏకంగా అసెంబ్లీ దాకా వెళ్ళింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆళ్ళగడ్డలో రియల్ ఎస్టేట్ వెంచర్ వేశారు. అందుకోసం ప్రభుత్వ భూమి కబ్జా చేశారని ఆరోపిస్తున్నారు సిట్టింగ్ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. గతంలోనే మాజీ మంత్రిగా ఆమె ఇవే ఆరోపణలు చేసినా%ౄ%అప్పుడు పెద్దగా ప్రాధాన్యత రాలేదు. కానీ%ౄ% మొన్నటి ఎన్నికల్లో అఖిల ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గెలవడం, అసెంబ్లీ సమావేశాల్లో శిల్పా రియల్ ఎస్టేట్ వెంచర్ గురించి ప్రస్తావించడంతో ప్రాధాన్యత వచ్చింది. వెంచర్‌లో కేసీ కెనాల్‌కు సంబంధించిన కాలువ ఉందని, ప్రభుత్వ భూమి ఆక్రమించి, కాలువను మళ్లించి ప్లాటింగ్ వేశారంటూ సభలో ప్రస్తావించారు భూమా. ఎలాంటి అనుమతి లేకుండా, ఇష్టానుసారం శిల్ప వెంచర్స్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసిందన్నది ఎమ్మెల్యే వెర్షన్. దాదాపు 7 వేల ఎకరాలకు సాగునీరు అందించే కాలువను మళ్లించారని ఆరోపిస్తున్నారు ఆమె.ఈ ఆక్రమణకు సహకరించిన అధికారులపై కూడా వేటు వేయాలని అసెంబ్లీ వేదికగా కోరారు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే. కేవలం మాటలతో సరిపెట్టకుండా%ౄ% అధికారుల ద్వారా ఆక్రమణలు తొలగించేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ విషంలో మాజీ ఎమ్మెల్యే వెర్షన్ మరోలా ఉంది. ఎలాంటి భూ ఆక్రమణలు లేవని, ఎమ్మెల్యే అఖిలప్రియ ఉద్దేశ్యపూర్వకంగానే ఆ విషయాన్ని రచ్చ చేస్తున్నారని అంటున్నారు శిల్పా



చక్రపాణిరెడ్డి. నిబంధనల ప్రకారమే కాలువకు ప్రత్యామ్నాయంగా స్థలం ఇచ్చి వెంచర్ వేశామని, అందులో ప్రభుత్వ భూమి ఏమి లేదన్నది ఆయన వాదనగా తెలిసింది. కేవలం రాజకీయ కారణాలతోనే తమపై ఆరోపణలు చేస్తున్నారనేది ఈ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వెర్షన్. తమ సొంత ఖర్చులతో కాలువ నిర్మించాలన్న నీటిపారుదల శాఖ అధికారుల నిబంధనల ప్రకారమే వెంచర్ వేసినట్టు చెబుతున్నారట ఆయన. తమ వెంచర్ కారణంగా ఒక్క రైతు కూడా నష్టపోయే పరిస్థితి లేదని, గతంలో ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుందో , ఇపుడు కూడా అంతే ఉందన్నది శిల్పా చక్రపాణి రెడ్డి వర్గం వాదన. ఓవైపు రాజకీయంగా ఇంత రచ్చ జరుగుతున్నా%ౄ% ఏది నిజమో చెప్పాల్సిన అధికారులు మాత్రం కామ్‌గా ఉన్నారు. వాళ్ళు వెంటనే నోరు విప్పి ఎవరి వాదన వాస్తవమో తేల్చేసి ఈ పొలిటికల్ కంపును కడిగేయాలంటున్నారు స్థానికులు. ఈ రాజకీయం రివెంజ్‌ల దాకా వెళ్ళక ముందే జోక్యం చేసుకుని ఎండ్ కార్డ్ వేయాలంటున్నారు.